విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
1-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 121

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD







2లో

## జైశంకర్, పాకిస్థాన్ స్పీకర్ మధ్య కరచాలనం...

- ఢాకాలో కలుసుకున్న జైశంకర్, పాక్ జాతీయ అసెంబ్లీ స్పీకర్
- మే నెల సైనిక ఘర్షణ తర్వాత ఇదే తొలి ఉన్నతస్థాయి పరిచయం
- ఖలీదా జియా అంత్యక్రియల కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లిన నేతలు
- ఇరువురి మధ్య కరచాలనం, పలకరింపులు మాత్రమేనని స్పష్టం
- భేటీ ఫొటోలను అధికారికంగా విడుదల చేసిన బంగ్లాదేశ్ ప్రభుత్వం

# 2026లో రెట్టింపు అభివృద్ధికి హామీ...

### ప్రజలకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు



- 2025 ఏడాది విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు అని వ్యాఖ్య
- డబుల్ డిజిట్ వృద్ధి, గూగుల్ వంటి పెట్టుబడులు సాధించామని వెల్లడి
- 2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తామని హామీ
- ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు

- మిగతా 2వ పేజీలో



## సీనియర్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

- సీనియర్ కాంగ్రెస్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- మోకాలి శస్త్రచికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జానారెడ్డి
- హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు ం కనుక్కున్న సీఎం
- భేటీకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో ం పంచుకున్న వైనం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డిని పరామర్శించారు. ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న జానారెడ్డి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనకు సంబంధించిన వివరాలను, ఫోటోలను ముఖ్యమంత్రి తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. సీనియర్ నేత ఆరోగ్యం పట్ల

- మిగతా 2వ పేజీలో




## విశాఖపై నెత్తుటి మరకలు

- ఆందోళనలో సిటీ ఆఫ్ డెస్టినీ
- 2024లో 24 కాగా.. 2025లో 35 హత్యలు
- పెరిగిన ద్వేషపూరిత నరహత్యలు
- రక్తసిక్తం అవుతున్న రహదారులు
- 2025లో 349 మంది దుర్మరణం



## ఏ ఫర్ ఆంధ్రా"... 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది

- ఏ-జడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్

## అసాంఘిక శక్తులకు అడ్డాగా అపెరల్ పార్క్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో తొండలు గుడ్లు పెట్టేలా మారింది
- పిచ్చి మొక్కలు, చెత్త పేరుకు పోయాయి..
- 'వర్కర్ టు ఓనర్'కార్యక్రమం మూలన పడింది
- సంక్రాంతి తర్వాత 10 వేల మంది నేతన్నలతో మహాధర్నా





## అనుమతులు శుద్ధ అబద్ధం

- హరీశ్‌రావుపై మంత్రి ఉత్తమ్ ఫైర్
- పోలవరం-బనకచర్ల పీఎఫ్ఆర్‌కి ఇంకాసూత్రప్రాయ ఆమోదమే లభించలేదు
- అది లభించే వరకు డీపీఆర్ తయారీ ప్రక్రియ చేపట్టవద్దంటూ ఏపీపై కేంద్రం ఆంక్షలు విధించింది
- అయినా ప్రాజెక్టును కేంద్రం ఆమోదించిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు

2లో

## ఒక్కో డెలివరీకి రూ.150

- కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించే వేళ వర్కర్లకు ఇస్తాం: జొమాటో
- ఈ సమయంలో రూ.2 వేల వరకు ప్రోత్సాహకాలు: స్విగ్గీ
- వేతనాలు పెంచాలని సమ్మెకు సిద్ధమైన గిగ్ వర్కర్లు..
- అయినా ఒక్క రోజు పెంపుతో సంస్థల సరి



# జైశంకర్, పాకిస్థాన్ స్పీకర్ మధ్య కరచాలనం...

భారత్, పాకిస్థాన్ మధ్య గత కొంతకాలంగా నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఇరు దేశాల ఉన్నతాధికారులు చాలా కాలం తర్వాత ముఖాముఖిగా కలుసుకున్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ అయాజ్ సాదిఖ్ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఒకరినొకరు పలకరించుకున్నారు. గత మే నెలలో ఇరు దేశాల మధ్య సైనిక ఘర్షణ జరిగిన తర్వాత ఈ స్థాయిలో ఇద్దరు నేతలు ఎదురుపడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా బుధవారం జరిగిన అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఇరువురు నేతలు తమ తమ దేశాల ప్రతినిధులుగా ఢాకాకు విచ్చేశారు. ఈ సందరరేగా పార్లమెంట్ కాంప్లెక్స్‌లో వీరి మధ్య కొద్దిసేపు మాటామంతీ, కరచాలనం చోటుచేసుకుంది. ఇది అధికారిక ద్వైపాక్షిక సమావేశం కాదని స్పష్టమవుతోంది. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ కార్యాలయం వీరి భేటీకి సంబంధించిన ఫొటోలను అధికారికంగా విడుదల చేసింది. ఈ భేటీపై పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సెక్రటేరియట్ ఒక ప్రకటన విడుదల చేసింది. జైశంకరే స్వయంగా స్పీకర్ సాదిఖ్ వద్దకు వచ్చి కరచాలనం చేసి, తనను తాను పరిచయం చేసుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ పలకరింపుపై భారత విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేకంగా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సుమారు నాలుగు గంటల పర్యటనలో భాగంగా ఢాకాకు వచ్చిన జైశంకర్, ఖలీదా జియా కుమారుడు తారిక్ రెహమాన్‌ను కూడా కలిసి ప్రధాని మోదీ తరపున సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన చెన్నైకి బయలుదేరి వెళ్లారు.

# న్యూ ఇయర్ వేడుకల వేళ.. ఉగ్ర కుట్ర భగ్నం?



ఢిల్లీ: నూతన సంవత్సరం వేడుకల వేళ రాజస్థాన్‌లో కలకలం రేగింది. రాజస్థాన్ టోంక్ జిల్లాలో పేలుడు పదార్థాలు ఉన్న కారును స్వాధీనం చేసుకున్నారు. 150 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంచులతో ఉన్న కారును సీజ్ చేశారు. 200 కాట్రేడ్జిలు, ఐదు బండిల్స్ వైర్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ చేస్తున్నారు. భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బరోని పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. నిందితులు బుండీ నుండి టోంక్‌కు పేలుడు పదార్థాలను తరలిస్తున్నారని పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో సురేంద్ర మోచి, సురేంద్ర పట్వాలను అరెస్ట్ చేసిన పోలీసులుపలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. డీఎస్పీ మ ృత్యుంజయ మిశ్రా మాట్లాడుతూ.. నిఘా వర్గాల సమాచారం మేరకు పెద్ద ఆపరేషన్ చేపట్టామని.. వాహనం నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని.. కేసులో అన్ని కోణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. కాగా, అమోనియం నైట్రేట్‌ను పేలుడు పదార్థాలతో కలిపి వాడతారు.

# అసాంఘిక శక్తులకు అడ్డాగా అపెరల్ పార్క్

సిరిసిల్ల: దేశంలోనే ఎక్కడా లేని విధంగా నేత కార్మికులను యజమానులను చేసేందుకు రూ.400 కోట్లతో బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల శివారులో నిర్మించిన అపెరల్ పార్క్..కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చిమొక్కలు, చెత్తతో నిర్వహణ లేక పార్క్ తొండలు గుడ్లు పెట్టేలా మారిందని విమర్శించారు. గతంలో సిరిసిల్లలో నేతన్న ఆత్మహత్యలకు చలించిపోయిన అప్పటి ఉద్యమనేత కేసీఆర్ రూ.50 లక్షలను వారి సంక్షేమానికి అందించారని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చే దాకా ధైర్యంగా ఉండండి.. నేతకార్మికులను ఆదుకుంటామని మాట ఇచ్చి. ముఖ్యమంత్రిగా నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. రూ.3,400 కోట్లతో రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చీరను బతుకమ్మ పండగ కానుకగా అందించామని చెప్పారు. గతంలో రూ.7 వేల నుంచి రూ.8 వేలు పొందే నేత కార్మికులు బతుకమ్మ చీరల ఆర్డర్లతో రూ.15 వేల నుంచి రూ.20 వేలు పొందుతున్నారని వివరించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలోని అపెరల్ పార్క్‌ను బుధవారం సందర్శించిన సందరరేగా కేటీఆర్ మాట్లాడారు.


**అదుతే పథకాన్ని పక్కన పెట్టారు..**

'సిరిసిల్లలో మూడంచెల వ్యవస్థగా.. నిరుపేద కార్మికులు, ముధ్యతరగతి ఆసాములు, పెట్టుబడిదారులైన యజమానులు ఉన్నారని కేసీఆర్ గుర్తించారు. క్షేత్రస్థాయిలో ఉన్న కార్మికులను సాంచాల (పవర్‌లూమ్స్)కు ఓనర్లను చేయాలనే అదుమేత ఆలోచనలతో రూ.400 కోట్లతో 200 ఎకరాల్లో 50 షెడ్లను నిర్మించామన్నారు. ఆ షెడ్లకు నేత కార్మికులను ఓనర్లను చేసి, ప్రభుత్వ వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా శాశ్వత ఉపాధి కల్పించినట్లు అవుతుందని భావించాం. తొలి విడత 1,500 మంది నేతన్నలను ఓనర్లను చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. తిరుపూరు తరహాలో సిరిసిల్ల వస్త్రోత్పత్తి రంగంలో అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించాం. కానీ దురద ృష్టవశాత్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో 'వర్కర్ టు ఓనర్'పథకం పక్కన పడింది..'అని కేటీఆర్ మండిపడ్డారు. 'బీడీలు చేస్తే.. మహిళల ఆరోగ్యం పాడువుతుందని రాష్ట్రంలోని 4.50 లక్షల బీడీ కార్మికులకు బీఆర్ఎస్ హయాంలో ఆసరా పెన్షన్ అందించాం. వీరికి మెరుగైన ఉపాధి కల్పించేందుకు అపెరల్ పార్క్‌లో గ్రీన్‌నీడిల్, టెక్స్‌ఫోర్ట్ యూనిట్లను ఏర్పాటు చేశాం. ఆ రెండు యూనిట్లతో 2,500 మంది మహిళలకు రూ.8 వేల నుంచి రూ.12 వేలు ఉపాధి లభిస్తుంది. ఆ రెండు యూనిట్లకు బీఆర్ఎస్ హయాంలోనే ఒప్పందాలు జరిగాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క పరిశ్రమ సిరిసిల్లకు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నేతన్నలకు ఉపాధి కల్పించాల్సిన వర్క్‌షెడ్లు ఇప్పుడు వడ్ల గోదాములుగా మారాయి. మరిన్ని యూనిట్లను గోదాములుగా ప్రైవేటు సంస్థలకు అమ్మేందుకు కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సంక్రాంతి తర్వాత సిరిసిల్లలోని 10 వేల మంది నేతన్నలతో అపెరల్ పార్క్‌లో మహాధర్నా చేస్తాం..'అని కేటీఆర్ హెచ్చరించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలోనూ ప్రస్తావిస్తానని అన్నారు. వర్కర్లను ఓనర్లుగా మార్చాలని, లబ్ధిదారులకు షెడ్లు, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# శాఖపై నెత్తుటి మరకలు

విశాఖ నగరానికి నెత్తుటి మరకలు అంటుకుంటున్నాయి. వరుస హత్యలు, నెత్తురోడుతున్న రహదారులతో నగరం ఉలిక్కిపడుతోంది. పోలీస్ శాఖ చేపట్టిన చర్యలతో మొత్తంగా నేరాల రేటు తగ్గిందని గణాంకాలు చెబుతున్నప్పటికీ.. మనిషి ప్రాణాలు తీసే కిరాతక నేరాలు పెరగడం భయాందోళనలకు గురిచేస్తోంది. ముఖ్యంగా 2024తో పోలిస్తే 2025లో హత్యల సంఖ్య గణనీయంగా పెరగడం, రహదారులపై మరణ మ ృదంగం ఆగకపోవడం నగర ప్రజలను కలవరపెడుతోంది. గత ఏడాది 24గా ఉన్న హత్యలు ఈ ఏడాది 35కు చేరడం, రోడ్డు ప్రమాదాల్లో ఏకంగా 349 మంది బలవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నగరంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని పోలీసులు భరోసా ఇస్తున్నా.. పెరుగుతున్న ఈ ఘోరాలు చూస్తుంటే 'విశాఖ సేఫేనా?'అనే ప్రశ్న ప్రజల మదిలో మెదులుతోంది. - అల్లిపురం విశాఖను సురక్షిత నివాస ప్రదేశంగా మార్చడానికి పోలీస్ శాఖ చేపట్టిన సమర్థవంతమైన చర్యలతో నగరంలో నేరాలు 12.71 శాతం మేర తగ్గుముఖం పట్టాయని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 2025లో పోలీసులు సాధించిన ప్రగతి, ఛేదించిన కేసుల వివరాలను సీపీ వెల్లడించారు. 2024లో 5,921 కేసులు నమోదు కాగా.. 2025లో 5,168 కేసులు నమోదయ్యాయని వివరించారు. 2026లో మరింత సమర్థవంతమైన పోలీసింగ్‌తో, అత్యాధునిక సాంకేతికతను జోడించి 'ప్రశాంత విశాఖే'లక్ష్యంగా ముందుకు వెళతామని సీపీ స్పష్టం చేశారు. అనధికార డిపాజిట్ పథకాల నిషేధ(బడ్స్) చట్టం%--%2019ను రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా విశాఖలో అమలు చేసినట్లు సీపీ తెలిపారు. ఈ చట్టం కింద 26 కేసులు నమోదు చేశామన్నారు. ఈ ఏడాది మొత్తం 653 ఆర్థిక నేరాలు నమోదైనట్లు వెల్లడించారు. 2024లో 1,149 చోరీ కేసులు నమోదు కాగా, 2025లో 1,126 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జరిగిన దొంగతనాల్లో మొత్తం రూ.7.82 కోట్ల సొత్తు చోరీకి గురవగా, అందులో రూ.4.90 కోట్ల విలువైన ఆస్తులను పోలీసులు రికవరీ చేశారు. 2025లో ఇంటి దొంగతనాలు, సెల్‌ఫోన్ దొంగతనాల నేరాల్లో 6 కేజీల బంగారం(విలువ రూ.5.25 కోట్లు), 16.1 కేజీల వెండి, రూ.67లక్షల నగదు, 186 మోటార్ సైకిళ్లు, 9 ఆటోలు, 2 లారీలు, 1 బస్సు, 5 కార్లు, 15 ల్యాప్‌టాప్‌లు, 139 మొబైల్ ఫోన్లు, రూ.6.33 కోట్ల విలువైన 4,222 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. మొత్తం రూ.10.56 కోట్ల విలువైన ఆస్తిని 757 మంది బాధితులకు అందజేశారు. విజిబుల్ పోలీసింగ్, నేర ప్రభావిత ప్రదేశాల జియో మ్యాపింగ్, మహిళా పోలీసుల పర్యవేక్షణ, కుటుంబ తగాదాలకు సంబంధించి కౌన్సెలింగ్ వంటి చర్యలతో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయని సీపీ తెలిపారు. 2024లో 1,216 కేసులు నమోదు కాగా, 2025లో 951 కేసులు (21.79 శాతం తగ్గుదల) నమోదయ్యాయి. పిల్లలపై నేరాలు కూడా 42.74 శాతం వరకు తగ్గినట్లు సీపీ వెల్లడించారు. 2024లో 131 కేసులు రాగా, 2025లో 75 నమోదయ్యాయి. నగర భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ కోసం 22 స్టేషన్ల పరిధిలో 15 డ్రోన్ల ద్వారా 2,833 చోట్ల రెక్కీ నిర్వహించారు. పండగలు, ర్యాలీలు, వీఐపీ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణలో డ్రోన్లను వినియోగించి 453 కేసులు నమోదు చేశారు.

# 2026లో రెట్టింపు అభివ ృద్ధికి హామీ...



నడిపించిన గొప్ప మలుపు" అని ఆయన అభివరి?ంచారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వ ృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 'మొంథా' తుఫాను వంటి ప్రక ృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు. ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి "హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ" లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.

# ఏ ఫర్ ఆంధ్రా"... 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది



ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై 'ఏ టు జడ్' (%ూ్గ-%) పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా 'ఏ' (%ూ%) అక్షరంతో మొదలవ్వగా.. దానికి 'ఏ ఫర్ ఆంధ్రా' (%ూ టశీతీ ూఅసఠ్రతీఖ%) అని నామకరణం చేయడం విశేషం. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. "2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా (%×అఎఖు%'%ం అవష్‌వఎ్ట్ర ఖుతీశ్రీఅఅస్త్ర%) ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొంది. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

# ఒక్కో డెలివరీకి రూ.150

న్యూఢిల్లీ, డిసెంబరు 31: కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తున్న సమయంలో తమ డెలివరీ వర్కర్లకు కాస్త ప్రోత్సాహకం ఇస్తున్నట్టు స్విగ్గీ, జొమాటో తదితర ఈ-కామర్స్ సంస్థలు వెల్లడించాయి. డిసెంబరు 31న సాయంత్రం 6 గంటల నుంచి 12 గంటల వరకు చేసే ప్రతి డెలివరీకి రూ.120 నుంచి రూ.150 చొప్పున చెల్లిస్తామని జొమాటో తెలిపింది. మొత్తంగా ఈ రోజున ఒక్కో డెలివరీ వర్కర్‌కు రూ.3 వేల వరకు అందేలా చూస్తామని పేర్కొంది. మరోవైపు డిసెంబరు 31న సాయంత్రం 6 నుంచి 12 వరకు డెలివరీ వర్కర్లకు రూ.2వేల వరకు అందేలా చూస్తామని.. 31న, 1న రెండు రోజుల్లో మొత్తంగా రూ.10 వేల వరకు ఇన్సెంటివ్‌లు అందిస్తామని స్విగ్గీ హామీ ఇచ్చినట్టు ఆ సంస్థ అధికారులు తెలిపారు. కాగా, తమకు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని స్విగ్గీ, జొమాటో, జెప్టో, తదితర ఈ-కామర్స్ యాప్‌ల డెలివరీ వర్కర్లు దేశవ్యాప్తంగా డిసెంబరు 31న సమ్మె చేస్తామని ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో డెలివరీ వర్కర్లు అందుబాటులో ఉండేలా తాత్కాలికంగా అధిక వేతనం ఇచ్చేందుకు స్విగ్గీ, జొమాటో సిద్ధమయ్యాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# అనుమతులు శుద్ధ అబద్ధం

హైదరాబాద్: పోలవరం%--%బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)కు సూత్రప్రాయ ఆమోదం లభించకుండా.. ప్రాజెక్టు డీపీఆర్ తయారీ ప్రక్రియను చేపట్టరాదంటూ కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) డిసెంబర్ 4న రాసిన లేఖలో ఏపీపై ఆంక్షలు విధించిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఇప్పటివరకు సూత్రప్రాయ ఆమోదమే తెలపలేదని చెప్పారు. అనుమతులు జారీ చేసినట్లు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎలా ప్రకటించారంటూ తప్పుబట్టారు. నిత్యం అబద్ధాలతో రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే హరీశ్‌రావు మరో శుద్ధ అబద్ధాన్ని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలో మా ప్రభుత్వం నిష్క్రియాపరత్వంతో వ్యవహరించడం లేదు. మా పోరాటాల ఫలితంగానే బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం ఆంక్షలు విధించింది. గోదావరి జలాలను అక్రమంగా తరలించుకోవడానికి ఏపీ ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. మా ప్రయత్నాల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు తొలిదశ పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలోని నిపుణుల మదింపు కమిటీ తిరస్కరించింది. ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఏపీ టెండర్లను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ సైతం దాఖలు చేశాం. వాస్తవానికి బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించినట్టు తెలిసిన వెంటనే కేంద్ర జలశక్తి శాఖ, సీడబ్ల్యూసీ, క ృష్ణా? బోర్డు, గోదావరి బోర్డు, పీపీఏకి వివిధ స్థాయిల్లో ఫిర్యాదులు చేశాం. సీఎం, నేను లేఖలు సైతం రాశాం. సీడబ్ల్యూసీ నిబంధనల ప్రకారమే ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలిస్తామంటూ జలశక్తి శాఖ మంత్రి మాకు హామీ ఇచ్చారు..'అని ఉత్తమ్ తెలిపారు. 'గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం వరద జలాలపై పరీవాహక ప్రాంత రాష్ట్రాలన్నింటికీ హక్కులుంటాయని, ఏకపక్షంగా ఏపీ ఆ జలాలను వాడుకోవడం ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధమని ఇప్పటికే కేంద్రానికి పలుమార్లు చెప్పాం. కొత్తగా ఏర్పడిన తెలంగాణ అవసరాలు సంపూర?ంగా తీర్చడానికి వీలుగా ఇంకా పూర్తి స్థాయిలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టలేదు కాబట్టి, ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపడితే మా న్యాయమైన హక్కులకు నష్టం కలుగుతుందని తెలియజేశాం. 1,486 టీఎంసీల గోదావరి నికర జలాల్లో తెలంగాణకు 968, ఏపీకి 518 టీఎంసీల వాటాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ఎన్నో అడ్డంకులను స ృష్టించడంపై, మిగులు జలాలపై లేని హక్కులను స ృష్టించుకోవడానికి అక్రమ ప్రాజెక్టులను ఎడాపెడా చేపట్టడంపై కేంద్రానికి ఆందోళన తెలియజేశాం..'అని మంత్రి వివరించారు.



# సీనియర్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1946 జూన్ 20న జన్మించిన జానారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు స ృష్టించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా, తెలంగాణ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

## మాజీ ఎంపీ,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య





గౌడ్ చౌటుప్పల్.డిసెంబర్ 31. ప్రభాత సూర్య : రానున్న మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో బీజేపీ జెండా ఎగురవేయాలని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు.బుధవారం భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని హోటల్ 09లో త్వరలో జరగబోవు చౌటుప్పల మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ డాక్టర్ బూర నరసయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ..చౌటుప్పల్ మున్సిపాలిటీ లో గల 20 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని మాజీ ఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు . కాంగ్రెస్ పార్టీ అమలు గాని ఆరు గ్యారంటీల హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ప్రజలను కోరారు.అనంతరం మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... చౌటుప్పల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాలన మీద బీజేపీ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి స్థానిక ఎమ్మార్వో, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ లకు అక్రమ కట్టడాలు,మురికి కాలువల మీద వినతి పత్రాలు ఇచ్చిన చరిత్ర బిజెపి పార్టీకి ఉందన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కండువాలు మార్చి ప్రజలను మోసం చేసారని,కావున రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కౌన్సిలర్లను గెలిపించుకొని చౌటుప్పల్ గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేయాలని జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ తెలిపారు. అనంతరం బీజేపీ పార్టీ గ్రామ సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్,పోలోజు శ్రీధర్ బాబు,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఆలే చిరంజీవి, మందొల్లగూడెం సర్పంచ్ తంగళ్ళ వెంకటేశం,రెడ్డి భావి సర్పంచ్ నందగిరి వెంకటేశం గౌడ్,కాట్రేవ్ సర్పంచ్ బోయ మహేంద్ర మని, గుజ్జుల సురేందర్ రెడ్డి,మునగాల తిరుపతిరెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,ఉబ్బు బిక్షపతి, ఉడుగు యాదయ్య గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, చికురి ప్రభాకర్, బూత్అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు- ఎంజేపీటీ ఏ.జి.ఓ కే వెంకట్రావు చౌటుప్పల్



**డిసెంబర్ 31. ప్రభాత సూర్య:** 2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ ఎంజేపీటీ తరపున విద్యార్థుల కు, తల్లిదండ్రులకు, ప్రధానో పాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, సహోద్యోగులకు ఏ.జీ.వో కే వెంకట్రావు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దూదిమెట్ల శివ యాదవ్



**చిట్యాల, డిసెంబర్ 31( ప్రభాత సూర్య):**తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో కలిసి చిట్యాల కు చెందిన సీనియర్ ఉద్యమ నాయకుడు దుది మెట్ల శివ అమిత్ రెడ్డిని కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 31. (ప్రభాత సూర్య)** :2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ ప్రజలకు, మిత్రులకు,శ్రేయోభిలాషులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ధర్మోజి గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ



**చౌటుప్పల్ డిసెంబర్ 31. ప్రభాత సూర్య:** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ధర్మోజి గూడెం గ్రామ ప్రజలకు,చౌటుప్పల్ మున్సిపల్,మండల ప్రజలకు ,అధికారులకు, నాయకులకు,కార్మికులకు, కర్షకులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, విద్య,వైద్య, న్యాయ రంగంలోని నిపుణులకు, కళాకారులకు, మిత్రులకు ధర్మోజి గూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెవిన్యూ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు



**మర్రిగూడ డిసెంబర్ 31 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలంలోనినిబంధనలకు విరుద్ధంగా మట్టి అక్రమ రవాణ చేయుచున్నారన్న సమాచారంతో ఈరోజు చెర్లగూడెం పరిధిలో మట్టి అక్రమ రవాణ చేస్తున్న ఒక టిప్పర్ మరియు జేజదీ ని సీజ్ చేయనైనది.,ఇట్టి వాహనాలను మరియు సంబంధిత వ్యక్తులపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడును., తహశీల్దారు హెచ్చరించారు.

## బ్రూణ హత్యలకు పాల్పడే ఆసుపత్రులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలి

మిర్యాలగూడ/ప్రభాత సూర్య:పట్టణంలోని షాబ్‌నగర్‌లో ఆరు నెలల ఆడ గర్భస్థ శిశువును తల్లి గర్భంలోనే హత్య చేసిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే నెలలు నిండకముందే లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటి గుర్తింపును రద్దు చేసి సంబంధిత డాక్టర్లపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఇలాంటి అక్రమ పరీక్షలను నిర్వహించిన, ప్రోత్సహించిన, సహకరించిన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో జిల్లా వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని ఆరోపిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన నిఘా, తనిఖీలు చేపట్టాలని ఆయన కోరారు.



## సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం.ఎస్పి కె.నరసింహ




**సూర్యాపేట/ప్రభాత సూర్య** :సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయమనిజిల్లా ఎస్పి కె.నరసింహ అన్నారుసూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ గా పని చేస్తున్న రాములు బుధవారం ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందిన ఏఎస్ఐ ని వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శు భాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను అభినందించారు, క్లిష్టమైన పోలీసు ఉద్యోగ విధుల నిర్వహణలో గృహిణిగా భర్తకు సహాయ సహకారాలు అందించడంలో భార్య సేవలు విలువైనవి అన్నారు. ఇంటిని, పిల్లలను ప్రయోజకులను చేయడంలో బార్య పాత్ర కీలమైనది అన్నారు. కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరి ఈ స్థాయికి చేరడం, జీవిత ప్రయాణంలో సంపూర్ణ సంతోషకరమైన ఉన్నత కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారు అని కొనియాడారు. ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సు కే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు.అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్తాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు.. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ ఆధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏవో మంజు భార్గవి, డిఎస్పీ నరసింహ చారి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, వెల్ఫేర్ ఎస్ఐ సాయిరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31( ప్రభాత సూర్య):**యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఉప్పరగొని అంజయ్య మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, జక్కిడి బాలిరెడ్డి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ మెంబర్ చింతల శైలజ సత్యనారాయణ, అందే యాదయ్య యాదవ్, ఉప్పరగొని యాదయ్య, బోయ శంకరయ్య, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల కృష్ణ, ఉప్పరగొని సంజీవ, చిలువేరు కృష్ణ, భూపతి బలరాం, దుర్గం గోపాల్, దుర్గం వెంకటయ్య, వెంకటయ్య సేటు, నేనావత్ లక్ష్మణ్, రేవనపల్లి గోపాల్, బొమ్మరు గొని రవి, ఎర్రోళ్ల ముత్తయ్య, ఉప్పరగొని వెంకటయ్య, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి రూ. 500 కోట్లు కేటాయించాలి

## నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి

## ప్రాజెక్టు పూర్తి చేసి మూసీ నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

భువనగిరి, డిసెంబర్ 31( ప్రభాత సూర్య):అసెంబ్లీ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు 500 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపుకు గురైన గ్రామాలకు, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మూసీ మురికి నీళ్లతో బాధపడుతున్న ఈ ప్రాంత రైతాంగానికి ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని సూచించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని 10 మండలాలకు సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టు 90 శాతం పైగా నిర్మాణం పూర్తయిన నేటికి ముంపు గ్రామాలకు, నిర్వాసితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వము 90 శాతం ప్రాజెక్టును పూర్తి చేసిన ఈ ప్రభుత్వము మిగిలిన 10 శాతానికి డబ్బులు కేటాయించక పోవడం చాలా దారణమని అన్నారు . అధికారం చేపట్టిన వెంటనే ప్రాజెక్టును చేస్తామని చెప్పిన స్థానిక శాసనసభ్యులు, ముఖ్యమంత్రి హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు. ముంపు గ్రామాలైన లప్పనాయక్ తండ, చౌక్ల తండాకు కేటాయించిన పాట్లను (ఇంటి స్థలాలను) ఆలేరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలోని 10 మండలాల్లో వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని, మూసీ విష జలాలతో రైతాంగాన్నికి విముక్తి కలుగుతుందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి కోసం తక్షణం స్పందించాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహించి నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని నర్సింహ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్ , కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య , మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి , కళ్లెం లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.




# మంచిర్యాల కార్పొరేషన్‌లో ఎగరేది కాషాయ జెండానే: రఘునాథ్ వెరబెల్లి





మంచిర్యాల, డిసెంబర్ 31 (ప్రభాత సూర్య)మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడైనా గెలిచేది బీజేపీ పార్టీనేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని విమర్శించారు. కార్పొరేషన్‌గా ఏర్పడినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకపోవడంతో వార్డుల న్నింటిలో చెత్త పేరుకుపోయిందన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాలు చూపడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మంచిర్యాల కార్పొరేషన్‌ను బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్‌కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బొడ్డు రఘునందన్, వైద్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కార్మిక కుటుంబానికి పది లక్షల రూపాయల చెక్ అందజేత

## ప్రమాదలు జరిగినప్పుడు కార్మికులను ఆదుకోవడానికి యజమాన్యాలు ముందుకు రావాలి

## ఉత్పత్తి, లాభాలు కాకుండా మానవత దృక్పథం ఉండాలి: సిఐటియు నేత కే. రాజయ్య...

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31 :పటాన్చెరు ప్రాంతంలోని పార్కర్ పరిశ్రమలో గత రెండు నెలల క్రితము కాంట్రాక్ట్ కార్మికుడు గుండె నొప్పితో మరణించడం జరిగినదని, ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారము పరిశ్రమ యజమాన్యం బాధిత కుటుంబానికి10 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడంతో ఆ హామీని నేడు నెరవేర్చడం జరిగిందని సిఐటియు నేత కే.రాజయ్య అన్నారు. ఈ చెక్కును యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిఐటియు జిల్లా కోశాధికారి కే. రాజయ్య, పరిశ్రమ హెచ్ఆర్ శివశంకర్, యూనియన్ నాయకులు పోచయ్య రాఘవేంద్ర ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కే.రాజయ్య మాట్లాడుతూ పరిశ్రమల యజమానులు ప్రమాదాలు జరిగితే కార్మికులను ఆదుకోవడం కోసం ముందుకు రావాలని ఆయన కోరారు, పరిశ్రమల యజమానులు ఎప్పుడూ ఉత్పత్తి, లాభల కోసమే కాకుండా కార్మికుల కోసం కూడా ఆలోచించాలని అన్నారు. పార్కర్ పరిశ్రమ ప్రైజ్ ముందుకు రావడం సంతోషమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ శివశంకర్ యూనియన్ నాయకులు పోచయ్య, రాఘవేంద్ర, చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు- మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్. డిసెంబర్ 31 ప్రభాత సూర్య:** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా మునుగోడు,చౌటుప్పల్ మున్సిపల్,మండల, గ్రామ ప్రజలకు,అధికారుల కు, నాయకులకు,కార్మికులకు, కర్షకులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, విద్య,వైద్య, న్యాయ రంగంలోని నిపుణులకు, మిత్రులకు మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .

## కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం నియామకం

### గ్రామ శాఖ అధ్యక్షుడిగా సుక్క రవీందర్,ప్రధాన కార్యదర్శిగా పక్కీరు ప్రభాకర్ రెడ్డి

### ఉపాధ్యక్షులుగా గుండ్ల శేఖర్,మీర్ జాంగిర్



**చౌటుప్పల్. డిసెంబర్ 31. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామశాఖ నూతన కార్యవర్గమును బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుక్క రవీందర్,ప్రధాన కార్యదర్శిగా పక్కీరు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుండ్ల శేఖర్,మీర్ జాంగీర్, కోశాధికారిగా బోయిన రాము యాదవ్,సోషల్ మీడియా ఇంచార్జ్ లుగా చందుపట్ల సాయి నేత, మహంకాళి పృథ్వీ కాంగ్రేస్ పార్టీ కార్యదర్శిగా తింక లింగస్వామి,కార్యవర్గ సభ్యులుగా సిలివేరు బిక్షపతి, మంత్రి శశిధర్, జొన్నగంటి సూర్యం, ఈదుదుల వంశీ,ఎండీ గాలబ్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సుక్క రవీందర్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన కాంగ్రేస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మల్కాపూర్ గ్రామ ఉప సర్పంచ్ మీసాల నర్సింహా, కాంగ్రేస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నస్తీపూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం..




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్31:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోక్ నాథ్ తమ విద్యార్థులు,గ్రామస్తులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను శుభ్రం చేశారు. పిల్లలచేత చెత్త వేయకు పాపం చేయకు అని విద్యార్థుల తో నినాదాలు చేయించారు. అనంతరం గ్రామ సర్పంచి ప్రమీల సాయిలు మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడంతో పాటు మన ఊరును మనమే శుభ్రం చేసుకోవాలీ అని పలు సందేహాలను విద్యార్థులకు నివృత్తిచేశారు. మనం చెత్తను చెత్తకుండిలోనే వేయాలని సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో విద్యార్థులు,మహిళలు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు కలసి ఊరు ఊరంతా శ్రమదానం చేసి గ్రామాన్ని శుభ్రపర్చారు. ఇదే స్ఫూర్తితో గ్రామాభివృద్ధిలో తోడ్పాటు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మహేందర్,వార్డు సభ్యులు ఏ పి ఎం రాజ శేఖర్, సీసీ సావిత్రి,కార్యదర్శి యాదయ్య,ఉపాధ్యాయులు శ్రీనివాస్,గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,గ్రామ సంఘం ఓ బి లు,గ్రూప్ లీదర్లు,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.



### నల్లగొండ అభివృద్ధే దిశగా తొలి అడుగుజిల్లా నూతన కలెక్టర్‌గా

# బాధ్యతలు స్వీకరించిన బడుగు చంద్రశేఖర్



**నల్లగొండ/ప్రభాత సూర్య:** నల్లగొండ జిల్లా పాలనకు నూతన దిశను చూపేలా బడుగు చంద్రశేఖర్ బుధవారం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ఇలా త్రిపాఠి నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ కాగా, ఆమె స్థానంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా సేవలందించిన బడుగు చంద్రశేఖర్‌ను ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు నియమించింది.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాకేంద్రిత పాలన, వేగవంతమైన సేవలు, పారదర్శకతే తన పాలన విధానమని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తామని, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను పెంచుతామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌ను మరింత ప్రజలకు చేరువ చేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సమర్థంగా అమలయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది నూతన కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు

# చౌటుప్పల్ లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు

### చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి...

### ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్

### సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ కుమార్



చౌటుప్పల్.డిసెంబర్ 31. ప్రభాత సూర్య :చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ..చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరమై కూలి నాలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. 2016లో సీఎం కేసీఆర్ కాన్వాయ్ కు అడ్డుపడిన 21 మంది పైన పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు.తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి పేద మద్దతు తరగతి విద్యార్థులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ రెడ్డి,నాయకులు బండారి సందీప్,విక్రమ్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టు నుండి ఘనపురం ఆయకట్టుకు నీటిని వెంటనే విడుదల చేయాలి

### నీటిని విడుదల చేయలేని పక్షంలో ప్రతి రైతుకు 25 వేల పంట నష్టపరిహారం చెల్లించాలి: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31:**మెదక్ జిల్లా నర్సాపూర్, సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘనపూర్ ఆయకట్టుకు 4.05 టీఎంసీ ల నీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ, ఇరిగేషన్ శాఖ నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ మీటింగ్‌లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొనడం జరిగింది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ప్రస్తుత సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ వెంటనే నీటి విడుదల చేయని పక్షంలో, సాగు చేయలేక నష్టపోయే రైతులకు ఎకరాకు 25,000 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలనీ ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా విని, నీటి విడుదలతో పాటు పరిహారం అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి అంటూ డిమాండ్ చేస్తూ, ఇరిగేషన్ శాఖ నిర్వహించిన అడ్వైజరీ మీటింగ్‌ను ఆమె బహిష్కరించడం జరిగింది.రైతుల హక్కుల పరిరక్షణ కోసం, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించే వరకు మా పోరాటం కొనసాగుతుందనీ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు .



### దాతృత్వం చాటుకున్న సర్పంచ్ జువ్వి నరసింహ - మృతురాలి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత

**చౌటుప్పల్. డిసెంబర్ 31. ప్రభాత సూర్య:**చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన ఏషగోని చిత్తారమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మోజిగూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. చిత్తారమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి దశదినకర్మకు క్వింటాల్ బియ్యం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.భవిష్యత్తులో ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, గ్రామ పెద్దలు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, ఊదరి లింగయ్య, ఊదరి శంకర్, పిసాటి భూపాల్ రెడ్డి, జంగం అంజయ్య, ఊదరి నర్సింహ్మా, చెన్నోజు విజయ్ చారి, ఊదరి పోశయ్య, సామిడి లింగారెడ్డి, ఊదరి ఇస్తారి, బద్రి గణేష్, జక్కలి యాదయ్య, గుర్రం మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### మహమ్మద్ వాజిద్ అంతక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు డాక్టర్ హామిద్ సబ్ చిన్న కుమారుడు మహమ్మద్ వాజిద్ గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాదులో వారి అంతక్రియలో పాల్గొని వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హలీం, ఫయాజ్ అలీకాన్, అబ్దుల్ బారి, సోహెల్, ముజాహిద్, గఫార్, టిఆర్ఎస్ నాయకులు నీళ్లలింగస్వామి, రాస మల్ల యాదగిరి, ముస్తఫా ఖాన్, హమన్, ఫెరోజ్, అజీమ్, హర్షద్, ఇమ్రాన్, ఇర్ఫాన్, నజీబ్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎవరిది పాపం? మిర్యాలగూడలో కన్నీళ్లు పెట్టించిన ఘటన





**మిర్యాలగూడ/ప్రభాత సూర్య:**కాల్వలో కలిసిపోయిన ఒక ఆడబిడ్డ జీవితంమిర్యాలగూడలో మానవత్వాన్ని చంపేసిన ఘటననల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బుధవారం ఒక మౌనవేదనను చూసింది. మాటలేని, తప్పులేని ఒక జీవితం మానవ క్రూరత్వానికి బలైంది. పట్టణంలోని షాబునగర్ ప్రాంతంలో గల మురుగుకాల్వలో గర్భస్థ ఆడ శిశువు మృతదేహం లభించడం ప్రతి హృదయాన్ని కలిచివేసింది.జన్మించే ముందు చూసే లోకం ఇదా?తల్లి ఒడిలో ఊపిరి పీల్చాల్సిన శిశువు, చెత్త మధ్య నలిగిపోయి బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు మురుగుకాల్వలో చెత్తను తొలగించే క్రమంలో కవర్‌లో చుట్టి ఉన్న చిన్న మృతదేహాన్ని చూసి నివ్వెరపోయాడు. ఆ క్షణం అక్కడ ఉన్నవారి కళ్లు తడిచాయి.సమాచారం అందుకున్న మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, వన్‌టౌన్ సీఐ నాగభూషణం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఆడ శిశువు కావడమే ఈ నేరానికి కారణమా?అక్రమంగా అబార్షన్ చేయించి, పుట్టకముందే ఆమె జీవితం ఆపివేసి, ఆధారాలు దొరకకుండా మురుగుకాల్వలో పడవేసి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. 'ఆడపిల్ల' అనే ఒక్క మాట ఓ జీవితం అంతం కావడానికి కారణమవుతుందా? అనే ప్రశ్న సమాజాన్ని వెంటాడుతోంది.ఒక పాపకు పేరు లేదుడకాని ఆమె మరణం వెనుక ఉన్న బాధ్యత ఎవరిది? తల్లిదా? తండ్రిదా? సమాజానిదా? లేక మనందరిదా?మానవత్వాన్ని మరిచి ఇలాంటి అమానుష చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సర్పంచ్ విజయేందర్



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 31 ( ప్రభాత సూర్య):** గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల పల్లాగట్టు తండా సర్పంచ్ విజయేందర్ నాయక్ అన్నారు. పారిశుద్ధ వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని డ్రైనేజీ మురుగు కాలువలను రోడ్లకు ఇరువైపులు ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు ధర్మ ,వార్డ్ మెంబర్ లు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వారోత్సవాలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 31(ప్రభాత సూర్య):** గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిసంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. పారిశుద్ధ వారోత్సవాలలో భాగంగా గ్రామంలో పలు వార్డులలో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ,రోడ్డు విధుల్లో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తీయిస్తూ,అవసరమైన చోట బ్లీచింగ్, ఫాగింగ్, చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కలల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజన్ లో వచ్చేటువంటి వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ మెరుగు సత్యం ,వార్డు నెంబర్లు సూర పెల్లి వెంకటేశం,పందుల యాదగిరి,కట్ల వనజ,పట్నం బాలకృష్ణ ,బల్గురి శివ ,చింతల శైలజ , సింగపంగ ప్రశాంతి,నీళ్ల అనిత,చిలివేరు రమాదేవి,మెగావత్ రఘు,సింగం బిక్షపతి ,గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సర్వేల్ గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు- సర్పంచ్ చందన రాజు

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 31. ( ప్రభాత సూర్య) :** 2026 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ సర్వేల్ గ్రామ సర్పంచ్ చందన రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ప్రతి కుటుంబంలో ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని సుఖశాంతులతో జీవించాలని వారు ఆకాంక్షింస్తూ ప్రజలకు, మిత్రులకు,శ్రేయో భిలాషులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు సమాచార హక్కు రక్షణ చట్టం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్



యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 31( ప్రభాత సూర్య):సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026 జనవరి 1 నూతన సంవత్సరం స్వాగతం పలుకుతున్న సందర్భంగా అధికారులకు , పాత్రికేయులకు , పోలీసులకు , వృద్ధులకు, మహిళలకు , యువకులకు , జిల్లా ప్రజలకి , రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శు భాకాంక్షలు ప్రతి ఒక్కరికి ప్రతికా ముఖంగా తెలియజేస్తున్నాను

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**నల్గొండ- ప్రభాత సూర్య:** మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగోని మాధవి జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గిడి సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మాధవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యగ్గిడి సుజాత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం తో పాటు మహిళాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మహిళలను అన్ని రంగాలలో రాణించే విధంగా మహిళా కాంగ్రెస్ తరపున కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోలేపల్లి రుద్ర, జిల్లా నాయకులు చింతపల్లి సదాలక్ష్మి, మండల అధ్యక్షురాలు స్వరూప రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కల లలిత, పట్టణ ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐతగోని సైదులు గౌడ్ నివాసంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**నల్గొండ -ప్రభాత సూర్య :**నల్గొండ పట్టణం రాక్ హిల్స్ కాలనీ ఐతగోని సైదులు గౌడ్ ధర్మపతి సంధ్య వారి కుమార్తెలు వైష్ణవి, లోహిత కుమారుడు ధనుష్, సైదులు స్వామి బుధవారం ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని 16వసారిగా దీక్ష తీసుకుని వారి స్వగృహం నందు అయ్యప్ప స్వామి అభిషేక పడిపూజ కార్యక్రమాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. నోముల శ్యాం గురుస్వామి, మేడం విశ్వ ప్రసాద్ అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం అయ్యప్ప స్వాములకు దీక్షలు, భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మరియు అయ్యప్ప స్వాములు, కాలనీవాసులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి

### భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి. :జిల్లా కలెక్టర్ ప్రావీణ్య






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ మ్యాపింగ్ పురోగతి, భూభారతి దరఖాస్తులస్థితిగతులనుసమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,బి ఎల్వోలు, బిఎల్వో సూపర్వైజర్ల సమన్వయంతో ఫీల్డ్ స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు.ఏ ఈ ఆర్ ఓ వారిగా రోజువారీ పురోగతి నివేదికలు తీసుకొని రెగ్యులర్‌గా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని తహసిల్దార్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. పూర్తి పారదర్శకంగా భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ..సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్కు బహిరంగ లేఖ



ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31:ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు బహిరంగ లేఖ పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల సమస్యలు విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలో మంచినీళ్లు, వాష్ రూమ్ లు సరిగా లేక విద్యార్థులు టీచర్ లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .మునిపల్లి మండలం పెద్ద లోడి గ్రామం లో ప్రభుత్వ హై స్కూల్ లో ఉన్న మంచినీటి కోసం విద్యార్థులు అవస్థలుపడుతున్నారని అన్నారు. ప్రతి సారి విద్యాధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని విమర్శించారు. పాఠశాలలో పిఈటీ టీచర్ లేరు. కావున కలెక్టర్ చర్యలు తీసుకొని పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సిములు, రమేష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి..!

### ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు



వేములపల్లి, డిసెంబర్ 31 ప్రభాత సూర్య న్యూస్ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,డిఎస్పి రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు...అర్ధరాత్రి రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు కాల్చడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, రాత్రివేళ ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

## నూతన ఎస్.ఐ భూమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు


రామకృష్ణాపూర్ డిసెంబర్ 31 ( క్రైమ్ మిర్రర్)రామకృష్ణాపూర్ పట్టణానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ భూమేష్ బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ని శాలువాతో సత్కరించి, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. పట్టణంలో శాంతిభద్రతలను కాపాడుతూ, రాజకీయాలకు అతీతంగా న్యాయపరమైన పాలన కొనసాగించాలని, బాధితులకు న్యాయం జరుగేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నందిపాటి రాజు, బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు, మందమర్రి మండల కార్యదర్శి మాదాసు రాజు, నాయకులు బత్తిని రాజు, గుండారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

చిట్యాల, డిసెంబర్ 31(ప్రభాత సూర్య):చిట్యాల లో పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఘనంగా గుత్తా అమిత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు. చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, జీవితంలో ఉన్నతమైన పదవి ఆశించాలని నార్కట్ పల్లి శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్యాల మండల కేంద్రంలో



ప్రభుత్వాసుపత్రిలో గుత్తా అమిత్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమంలో ఉరుమడ్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జన్నపాల శ్రీను పాల్గొని పండ్ల పంపిణీ చేశారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో గురుస్వామి బెల్లి వెంకటేశ్వర్లు , పండ్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతలో అందరూ భాగస్వాములు కావాలి:జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31:**రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జాతీయ రహదారి భద్రతా మాసాన్ని జనవరి 1 నుంచి 31 వరకు జిల్లాలో విస్తృతంగానిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.రహదారి భద్రతా మాసంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అవగాహన, ఎన్ఫోర్స్మెంట్‌శిక్షణ, తనిఖీలు, సమీక్ష సమావేశాలు వంటి కార్యక్రమాలతో కూడిన 31 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జనవరి 1న రహదారి భద్రతా మాసాన్ని అధికారికంగా ప్రారంభించి, రహదారి భద్రతపై ప్రతిజ్ఞ, పోస్టర్లు,బ్యానర్ల ఆవిష్కరణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.తదుపరి రోజుల్లో సీట్‌బెల్ట్ వినియోగం, హెల్మెట్ తప్పనిసరి , మద్యం సేవించి వాహనాలు నడపడకూడదని, అధిక వేగం, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం వంటి అంశాలపై కళాశాల విద్యార్థులతో ర్యాలీ లు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. హెవీ వెహికిల్స్, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షల నిర్వహణకు క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు, పాఠశాలల మేనేజ్మెంట్ కు పాఠశాలల బస్సుల సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్‌లను పోలీస్, ఆర్ అండ్ బీ శాఖలతో కలిసి గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.



యువత భాగస్వామ్యంతో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్ల ద్వారా ర్యాలీలు, వీధి నాటకాలు నిర్వహించనున్నారు. ఆటో, టాక్సీ, ఆర్‌టీసీ మరియు భారీవాహన డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్, ప్రయాణికుల ప్రవర్తన, ప్రథమ చికిత్సపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన, రంగోలి పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించనున్నారని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో "సేఫ్ విలేజ్ క్యాంపెయిన్" ద్వారా ఒక గ్రామాన్ని "మోడల్ రోడ్ సేఫ్టీ విలేజ్"గా ఎంపిక చేసి గ్రామస్తులకు రహదారి వినియోగంపై భద్రత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద రహదారి భద్రతపై చిన్న చిత్రాలు,ఆడియో,వీడియో సందేశాలు ప్రదర్శించనున్నారు. వాహనాల ఫిట్‌నెస్, కాలుష్య నియంత్రణ (పీయూసీ) తనిఖీలు, వాహనాల నిర్వాహనపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రహదారి భద్రతా థీమ్‌తో టాబ్లో ప్రదర్శన ఏర్పాటు చేసి,వాహన దారులకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రెడ్‌క్రాస్, వైద్యశాఖ సహకారంతో ప్రజలకు, డ్రైవర్లకు ప్రథమ చికిత్స, అత్యవసర స్పందనపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.జనవరి29 న మీడియా మరియు స్టేక్‌హోల్డర్ల సమావేశం నిర్వహించి, చేపట్టిన కార్యక్రమాల వివరాలు, విజయగాథలు, గణాంకాలను వెల్లడించనున్నారు. జనవరి 31న వాలెడిక్టరీ ఫంక్షన్ నిర్వహించి ఉత్తమంగా పనిచేసిన అధికారులు, వాలంటీర్లు, పాఠశాలలు, డ్రైవర్లను సన్మానించనున్నట్లు తెలిపారు.ఈ రహదారి భద్రతా మాసం కార్యక్రమాలలో అందరూ భాగస్వాములైవిజయవంతం చేయాలని, ట్రాఫిక్ నిబంధనలుపాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి, ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తిచేసారు.

# టిటిఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సరం,డైరీ, వాల్ క్యాలెండర్ లను ఆవిష్కరించిన టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి




మర్రిగూడ డిసెంబర్ 31 ప్రభాత సూర్య మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి ఎస్ యుటిఎఫ్ వాల్, స్టిక్కర్ క్యాలెండర్ మరియు డైరీని , టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి గారు మర్రిగూడ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాటోత్ రూప్ సింగ్, యరగండ్లపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎ.మాలతి గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి ఎస్ యుటిఎఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ బడుల అభివృద్ధికి పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అని అన్నారు. టి ఎస్ యుటిఎఫ్ క్యాలెండర్,ఎంతో ఆకర్షణీయంగా, ప్రభుత్వ జనరల్, ఐచ్ఛిక , సెలవుల వివరాలు ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. టి ఎస్ యుటిఎఫ్ డైరీ, విద్యా,అన్ని యాజమాన్య,ఉపాధ్యాయుల సర్వీసు సంబంధ , ప్రభుత్వ జి. ఓ లు సంబంధిత వివరాలు ఈ ఉపాధ్యాయ డైరీలో పొందుపరచడం జరిగిందని ఈ సమాచారం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య,టిఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి పున్న కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు ఎస్ .వెంకట్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు టి.రత్నకుమారి,జిల్లా ప్రతినిధి ఈ.హనుమంతు, కె. చిన్న వెంకటేశ్వర్లు, జి .వాసుదేవరావు,ఎం.డి.రజియుద్దీన్ ,పి.స్వప్న, నాగేంద్రమ్మ,ఎన్. శోభ ,సుధారాణి , మృణాళిని, లలిత,బి. వెంకటేశ్, ఆర్.రమేశ్ బాబు, ఎన్.రమేశ్, ఆర్.సికిందర్,మాధురి, జ్యోతి , గంగా భవాని, శోభ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి 500 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి

**ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి.. రాష్ట్ర మంత్రులను కలిసిన వ్యవసాయ వర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు**

**గండిపేట్ :** సూర్య ప్రతినిధిప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును, అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి పలు అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సమగ్ర అభివృద్ధి కోసం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రిని ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. నూతన వ్యవసాయ కళాశాల భవనాల నిర్మాణం, భవనాల నిర్వహణ, విద్యార్థుల కోసం సరిపడా వసతి గృహాల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ప్రస్తుతం వసతి గృహాల కొరత కారణంగా విద్యార్థులను గెస్ట్ హౌస్‌లలో ఉంచాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వ్యవసాయ పనిముట్ల పరిశోధన కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలని, విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధన కేంద్రాల ఆధునీకరణకు నిధులు కేటాయించాలని కోరారు. నూతన ప్రయోగశాలల ఏర్పాటు, కృత్రిమ మేధ (ఎ ఐ) ల్యాబ్‌లో పరికరాలు మరియు మౌలిక వసతుల కల్పనకు అభివృద్ధి నిధులు అవసరమని విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్ క్యాంపస్‌లో నాన్ టీచింగ్ ఉద్యోగుల కోసం క్వార్టర్స్ నిర్మించాలని



కూడా మంత్రికి వినతిపత్రం సమర్పించారు.విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, సరిపడా నిధులు లేక అభివృద్ధి కుంటుపడుతోందని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. అదే విధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై జనవరి 5వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులందరికీ ఆరోగ్య కార్డులు అందేలా చర్యలు తీసుకుంటానని మంత్రి భరోసా ఇచ్చినట్లు వారు వెల్లడించారు. మంత్రులను కలిసిన వారిలో టాసా ప్రతినిధులు డాక్టర్ కమలాకర్, డాక్టర్ రమేష్, అలాగే నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నేతలు ఎస్. జయరాం, పరమేష్, సులోచన, రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.


## సుర్దేపల్లి సర్పంచ్ ని అభినందించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం(సూర్య ప్రతినిధి) ఖమ్మం నగరం ఎస్ ఆర్ గార్డెన్ లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచ్ లను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామ సర్పంచ్ గరిడేపల్లి సుజాత- రామారావును ప్రత్యేకంగా అభినందించారు. సుర్దేపల్లిగ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ - ప్రభాత సూర్య:** నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుకొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారుప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన



రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారునూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# జిల్లాలో యూరియా స్టాక్ సమృద్ధిగా ఉంది..: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31:** జిల్లాలో యూరియాపూర్తిస్థాయిలో సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.జిల్లాలోని అన్ని పిఎసిఎస్ సొసైటీలు, సహకార సంఘాలు, అగ్రో కేంద్రాలు, హెచ్ ఎ సి ఎ, డీసీఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 4,598 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అందులో సహకార



సంఘాల వద్ద 312 మెట్రిక్ టన్నులు,ప్రైవేట్ డీలర్లు వద్ద 621 మెట్రిక్ టన్నులు,మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్ 3,665 మెట్రిక్ టన్నులుయూరియా స్టాక్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. యూరియాసరఫరా విడతల వారీగా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.


# యువత మత్తువైపు కాకుండా క్రీడల వైపు సాగాలిసారధి యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



గండిపేట్ : సూర్యా ప్రతినిధిరాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లో సారధి యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి వాలీబాల్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి యువజన సంఘం అధ్యక్షుడు సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సర వేళ యువత మత్తుపదార్థాల వైపు కాకుండా క్రీడలు, ఆరోగ్యకరమైన కార్యకలాపాల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం పెరుగుతుందని తెలిపారు.పోటీల్లో స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనగా, గెలుపొందిన జట్లకు సారధి యువజన సంఘం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో.సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (సారధి యూత్ క్లబ్ అధ్యక్షుడు), కొప్పుల నవీన్ గౌడ్ (జనరల్ సెక్రటరీ),సురికంటి మహేందర్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, సంరెడ్డి శశికాంత్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, సంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, నవారు చెన్న రెడ్డి, నోముల విట్టల్ యాదవ్, కొప్పుల కిషోర్ గౌడ్, కొప్పుల లక్ష్మన్ గౌడ్, కొప్పుల రోషన్ గౌడ్, కొప్పుల సాకేత్ గౌడ్, అక్కెం సంపత్ యాదవ్, గడ్డం సందీప్ యాదవ్, బుర్రోలు సాయి కుమార్, పి. సతీష్ రెడ్డి, తాటిపాముల శివ గౌడ్, ఎన్ను కార్తిక్ రెడ్డి, ఎండపల్లి సంతోష్ రెడ్డి, పసుల రవీందర్, లింగాల సంతోష్ గౌడ్, కె. ఉషాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను కలిసిన యశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి, డిసెంబర్ 31 (ప్రభాత సూర్య)** :తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ బుధవారం నంది నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు ముందస్తుగా తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నూతన డివిజన్లు గా ఏర్పడిన (247)



వివేకానంద నగర్ డివిజన్, (248) వెంకటేశ్వర నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుండి, విద్యార్థి విభాగం తరపున కార్పొరేటర్ అభ్యర్థిగా నేను ఆశిస్తున్నానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు యశ్వంత్ కుమార్ విన్నవించుకున్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యవినోద సమ్మేళనం

## కొత్తలాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంగ్లీష్ మూవీ ప్రదర్శనకు శ్రీకారం





ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 31:జిల్లాలో మండల రిసోర్స్ సెంటర్లకు అందించిన ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్‌లను వినియోగిస్తూ జిల్లాలో మొట్టమొదటిసారిగా సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం రాత్రి విద్యార్థినులకు ఇంగ్లీష్ మూవీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై విద్యార్థినులతో కలిసి సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా ఈ రెసిడెన్షియల్ పాఠశాలలోనే సినిమా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు వినోదంతో పాటు ప్రేరణాత్మక, స్ఫూర్తిదాయకమైన సినిమాలను స్క్రీన్ ద్వారా చూపించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ విధానంతో జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సినిమాలు కేవలం వినోదానికే కాకుండా, వాటి ద్వారా నీతి, విలువలు, మంచి నిర్ణయాలు నేర్చుకోవాలనివిద్యార్థినులకు సూచించారు. చూసి మర్చిపోకుండా, చూసిన దానినుంచి స్ఫూర్తి పొందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ భాషల సినిమాలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ విధంగా భాషలను అర్థం చేసుకొని, ఆయా భాషలపై విద్యార్థులకు పట్టు సాధించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరికీ కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, రెసిడెన్ని యల్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ క్యూరేటర్ బర్నోబా పదవీ విరమణ

## జూకు తీరని లోటు- ఆత్మీయ ఉద్యోగ పదవీ విరమణ వీడ్కోలు సభలో క్యూరేటర్ జె.వసంత, ఐ.ఎఫ్.ఎస్.




గండిపేట్ : సూర్యా ప్రతినిధి జూపార్క్ లో అంకిత భావంతో పని చేసే అధికారి పదవీ విరమణ చేయడం లోటుగానే భావిస్తున్నట్లు క్యూరేటర్ జె. వసంత అన్నారు. కుటుంబాని కంటే అధిక సమయం సుమారు 38 ఏళ్ల 10 నెలల కాలం పాటు అటవీ శాఖకు ఇవ్వడం, చివరి ఏడాదిన్నర కాలంలో డిప్యూటీ క్యూరేటర్ గా జూలోని వన్యప్రాణుల సంరక్షణ పట్ల ఆయన శ్రద్ధపూర్వక విధి నిర్వాహణ అభినందనీయమని ఆమె కొనియాడారు. డిప్యూటీ క్యూరేటర్ బర్నోబా ఆత్మీయ ఉద్యోగ పదవీ విరమణ వీడ్కోలు సభను బుధవారం జూలోని బయోస్కోప్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూ సిబ్బంది , అధికారులతో పాటు జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుంచి వివిధ హోదాల్లో బర్నోబా పని చేసిన ఆదిలాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ఎల్లారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్, వికారాబాద్ తదితర జిల్లాలు, ప్రాంతాల నుంచి సహ ఉద్యోగులు తరలి వచ్చారు. డిప్యూటీ క్యూరేటర్ బర్నోబా దంపతులు ఇద్దరు వేర్వేరు శాఖలలో ప్రభుత్వ అధికారులు కావడంతో వారి సర్వీసులో జరిగిన కుటుంబ దూర , బారాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం వీడ్కోలు సభకు హాజరైన ప్రతి ఒక్కరిలో ఆనంద బాష్పాలను తీసుకువచ్చాయి. ఓ అధికారి అనతీ కాలం పని చేసి పదవీ విరమణ చేసిన చోట ఆయన ఉద్యోగ ధర్మం పట్ల చూపిన శ్రద్ధను, సదరు సీనియర్ అధికారి నుంచి నేర్చుకున్న కర్తవ్య నిర్వాహణ బాధ్యతలను ఒక్కొక్కరుగా జూ ఉద్యోగులు సభలో వివరించడం అందరిలో వారి సేవల్లోని మంచి తనాన్ని , నేర్పరి తనాన్ని గుర్తు చేసిందని చెప్పాలి. కాగా వీడ్కోలు ప్రసంగంలో డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ హకీమ్ కంట తడి పెట్టం అందరిని కలచి వేసింది. ఈ కార్యక్రమంలో జూ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎఓ ఎం. రవి కుమార్, అసిస్టెంట్ క్యూరేటర్లు నజియా తబస్సుమ్, లక్ష్మణ్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఖుద్దూస్, సీనియర్ అసిస్టెంట్ లియాకత్ హుస్సెన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు మాదవీలత, ఎఫ్ఎస్ఓలు మంజుల, వెంకట్ రావు, పార్క్ సూపర్వైజర్ మోహన్ రెడ్డి, , జూ జీవశాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీనారాయణ, పిఆర్ఓ హెచ్.ఎం. హనీఫ్, జూ ఎడ్యుకేషన్ ఆఫీసర్ దీపక్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిచ్చిన ఎమ్మెల్యే తోడి మేఘూరెడ్డి

వనపర్తి: కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటిపాముల సర్పంచ్, వార్డు సభ్యులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ సర్పంచ్ శిరీష మద్దిలేటి వార్డు సభ్యులు రేణుక సురేష్, ఆంజనేయులు, అలివేలమ్మ లు, మండలాధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో స్థానం ఉంటుందని స్వేచ్ఛగా ఉండవచ్చునని ఎమ్మెల్యే వారికి సూచించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తను సర్పంచ్ గా గెలుపొందానని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, నేడు పలువురు వార్డు సభ్యులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శిరీష మదిలేటి పేర్కొన్నారు. 10 సంవత్సరాలు దీ=ూ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తాటిపాముల గ్రామానికి చెందిన 80 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, బాబు, చక్రవర్తి, వై రాములు తో పాటు మరో 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిలేటి చీూఖ× బాలరాజు, ఎల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ పాల్గోనాలి

మంత్రి పొన్నం: హైదరాబాద్ జనవరి 1 వ తేదీ నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి. రేపటి నుండి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం అవుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా శాఖ పక్షాన జనవరి 1 నుండి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నాం. అన్ని జిల్లాలు , మండలాలు , గ్రామాల్లో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులతో రోడ్డు బద్రత నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం ఇవ్వండి. ప్రతి పాఠశాల రోడ్ భద్రతా క్లబ్ లో చేరాలి. రవాణా శాఖ సూచనలు పాటించండి.. హెల్మెట్ ధరించాలి.. మద్యం తాగి వాహనం నడపరాదు,రాంగ్ రూట్లో ప్రయాణం వద్దు ,అతివేగంతో వాహనం నడపరాదు. రోడ్డు ప్రమాదాల వల్లే మరణాలు అధికంగా సంభవిస్తున్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,అధికారులు , విద్యార్థులు,ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు.

## అసెంబ్లీలో రేవంత్‌ను ఎదుర్కొనేందుకు హరీష్‌కు పవర్స్

హైదరాబాద్: అసెంబ్లీలో బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమిస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఉభయ సభల్లో పార్టీ గళాన్ని బలంగా వినిపించేందుకు అనుభవజ్ఞులైన నేతలకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేతలుగా బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాల ద్వారా అటు అసెంబ్లీలో, ఇటు మండలిలో అధికార పక్షాన్ని ధీటుగా ఎదుర్కోవాలని కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లయింది. శాసనసభలో హరీష్ రావుతో పాటు సబితా ఇంద్రారెడ్డి, తలాసాని శ్రీనివాస్ యాదవ్ లకు కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా నియమించారు. సభా వ్యవహారాలపై పూర్తి అవగాహన ఉన్న హరీష్ రావుతో పాటు, మహిళా, బీసీ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని సబితా ఇంద్రారెడ్డి, తలాసానిలకు ఈ కీలక బాధ్యతలు అప్పగించారు. వీరు ముగ్గురూ సభలో పార్టీ పక్షాన కీలక అంశాలపై చర్చను నడిపించనున్నారు. శాసనమండలిలో ఎల్. రమణతో పాటు పి.సతీష్ రెడ్డిని ఉప నేతలుగా ఎంపిక చేశారు. సభ్యులను సమన్వయం చేసేందుకు దేశపతి శ్రీనివాస్‌ను పార్టీ విప్‌గా నియమించారు. అసెంబ్లీలో సబిత, తలసానికి కూడా డిప్యూటీ లీడర్ హోదా ఇచ్చినప్పటి హరీష్ రావు మాత్రమే అధికారపక్షాన్ని ముఖ్యంగా రేవంత్ రెడ్డిని ఎదుర్కోనున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యే అవకాశాలు లేకపోవడంతో ఈ నియామకాలు ఆసక్తికరంగా ఉన్నాయి. గతంలోనూ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని హరీష్ రావే ఎదుర్కొన్నారు. కేటీఆర్ ఎక్కువగా జోక్యం చేసుకునేవారు కాదు. ఈ సారి నేరుగా హరీష్ రంగంలోకి వస్తున్నారు



## లంగర్‌హౌస్ బాపుఘట్‌లో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ ఉషారాణిగండిపేట్



**సూర్యా ప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. లంగర్‌హౌస్ బాపుఘట్‌లోని రామ్‌మందిర్‌లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను మాజీ కౌన్సిలర్ ఉషారాణి దర్శించుకున్నారు.

## శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయం అభివృద్ధి కొరకు 10001విరాళం



**పెబ్బేరు డిసెంబర్ 31 ప్రభాత సూర్యశ్రీ:** శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి. ఆలయంలో మాలధారణ వేసే స్వాముల కోసం, మహిళా భక్తుల కోసం ఆలయంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే కుంకుమార్చన కార్యక్రమం, వివిధ ధార్మిక కార్యక్రమాలకు నిత్య అన్నదానం కొరకై, ఆలయ అభివృద్ధి కొరకై. భక్తులు వస్తురూపమైనబిధన రూపేనా విరాళాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. బుధవారం. గుండ్రాతి. యాదగిరి గౌడ్ ధర్మపత్ని పద్మజా. కూతుర్లు నిహారిక, నిత్యశ్రీ . అయ్యప్ప స్వామికి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం 10,001. రూపాయిలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందించారు ఆలయ అభివృద్ధి కోసం, నిత్య అన్నదానం కోసం దాతలు సహకరించగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం



**గట్టుప్పల్ ప్రభాత సూర్య డిసెంబర్31:** గట్టుప్పల్ మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో. పేదింటి ఆడబిడ్డల వివాహాన్నికి బాసటగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గట్టుప్పల్ ఎమ్మార్వో కె రాములు సర్పంచ్ నామని జగన్నాథం ఆధ్వర్యంలో. చేతుల మీదుగా లబ్ధిదారులు కు మండల వ్యాప్తంగా. గ్రామపంచాయతీలకు. అంతంపేట. 7. వెల్మకన్నె. 7. గట్టుపల్. 9. తేరేటిపెల్లి. 2. ఎ ామాపురం. 3 లకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ సర్పంచ్ లు రావుల స్వప్న రమేష్, సింగం వెంకటేశం,పంకేర్ల ప్రభాకర్, చందా శ్రీలత వెంకటేష్. డిప్యూటీ తహశీల్దార్ సుకన్య ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు

## వెల్మకన్నె గ్రామానికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**గట్టుప్పల్ ప్రభాత సూర్య డిసెంబర్31:** గట్టుప్పల్ మండలం వెల్మ కన్నె గ్రామానికి సంబంధించిన ఎమ్మార్వో ఆఫీస్ లో. పేదింటి ఆడబిడ్డల వివాహాన్నికి బాసటగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గట్టుప్పల మండలంలోని వెల్మ కన్నె గ్రామానికి. సంబంధించిన. సర్పంచ్ రావుల స్వప్న రమేష్. చేతుల మీదుగా లబ్ధిదారులు కు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుకన్య. వార్డ్ మెంబర్లు వరికుప్పల మహేష్. టేకుమట్ల. శ్రీరాములు. టేకుమట్లనరసింహ. చలమల యాదగిరి రెడ్డి భీమనపల్లి రాజు. దోటి సాయిలు. ధోటి. సైదులు. నరసింహ. గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.